TGTEL/26/A5513

వార్తదీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 58 | 17 శనివారం అక్టోబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

ఇది కాంగ్రెస్ చేతగానితనం వల్ల వచ్చిన కరవు.. 1,000 టీఎంసీల నీళ్లను వృథాగా దిగువకు వదిలారు: కేటీఆర్

- తెలంగాణలో నీటి ఎద్దడికి కాంగ్రెస్ నిర్లక్ష్యమే కారణమని కేటీఆర్ ఆరోపణ
- 1,000 టీఎంసీల గోదావరి, కృష్ణా జలాలు వృథాగా దిగువకు వెళ్లాయని వ్యాఖ్య
- కన్నెపల్లి, దేవాదుల పంపులను సక్రమంగా వినియోగించలేదని విమర్శ
- పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి పంపులు ఆన్ చేయలేదని ఆరోపణ
- ఎల్‌నినో హెచ్చరికలున్నా ముందస్తు ప్రణాళికలు లేవని మండిపాటు

తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న నీటి ఎద్దడికి ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.

...మిగతా 2 లో...

ఢిల్లీలో ధర్నాలతో....
భారీ వ్యాపార నష్టం...
- పరిహారం కోరుతూ కోర్టులో రెస్టారెంట్ వ్యాపారి పిటిషన్

- కన్నాట్ ప్లేస్‌లో నిరసనలపై ఢిల్లీ హైకోర్టులో వ్యాపారి పిటిషన్
- ఆందోళనల వల్ల కలిగిన నష్టాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్
- అక్టోబర్ 10న జరిగిన ధర్నాతో రూ.200 కోట్ల నష్టం వాటిల్లిందని ఆరోపణ
- నిరసనలు, వ్యాపార హక్కుల మధ్య సమతుల్యం ఉండాలని వాదన
- ఈ వ్యాజ్యంపై అక్టోబర్ 27న విచారణ జరపనున్న ఉన్నత న్యాయస్థానం



దేశ రాజధాని ఢిల్లీలోని ప్రముఖ వాణిజ్య కేంద్రం కన్నాట్ ప్లేస్‌లో అనధికారిక నిరసనలు, ఆందోళనల కారణంగా వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని, వాటిని నియంత్రించవలసిందిగా కోరుతూ ఒక రెస్టారెంట్ యజమాని ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నిరసనల వల్ల సంభవించిన ఆర్థిక నష్టాలకు బాధ్యులైన వారి నుంచి పరిహారం ఇప్పించాలని ఆయన తన పిటిషన్‌లో అభ్యర్థించారు. ...మిగతా 2 లో...

అమెరికా మంత్రి పర్యటన: జైశంకర్‌పై రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో
రాజకీయ దుమారం

- అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటనపై రాహుల్ గాంధీ విమర్శలు
- విదేశాంగ మంత్రి జైశంకర్‌ను 'రూబియో సిబ్బంది' అంటూ పరోక్షంగా వ్యాఖ్యలు
- విదేశాంగ శాఖ అధికారులు గందరగోళంలో ఉన్నారంటూ 'ఎక్స్' వేదికగా పోస్ట్



అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటనకు ముందే రాజకీయ వివాదం నెలకొంది. ఈ పర్యటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. విదేశాంగ మంత్రిని ఉద్దేశించి ఆయన పరోక్షంగా 'రూబియో సిబ్బంది' అని సంబోధించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అసలేం జరిగింది?వచ్చే వారం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ యూనిట్‌ను సందర్శించనున్నారు. అనంతరం ముంబైలో పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశమవుతారు. ఈ భేటీలలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా పాల్గొంటారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు.ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "రూబియో తన సిబ్బందిని ముంబైకి రమ్మని ఆదేశించారు. మోదీ గారూ. ...మిగతా 2 లో....

బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పునకు కాంగ్రెస్ కుట్ర.. రాహుల్‌పై రాజ్‌నాథ్
సంచలన ఆరోపణలు...

- భారత్‌లో బంగ్లాదేశ్ తరహా పాలన మార్పునకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రాజ్‌నాథ్ ఆరోపణ
- ప్రజాస్వామ్యం పేరుతో దేశంలో అరాచకం సృష్టించాలని చూస్తోందని విమర్శ
- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలపై రక్షణ మంత్రి తీవ్ర వ్యాఖ్యలు
- అధికారం కోసమే రాజ్యాంగ సంస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపణ
- ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు



బంగ్లాదేశ్‌లో జరిగిన తరహాలో భారత్‌లోనూ పాలన మార్పునకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామనే పేరుతో దేశంలో అరాచకాన్ని సృష్టించేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని, రాజ్యాంగ సంస్థలను దెబ్బతీయడమే వారి లక్ష్యమని విమర్శించారు. శుక్రవారం ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్, రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.దేశంలో ఇటీవలి పరిణామాలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని రాజ్‌నాథ్ అన్నారు. యువత శక్తిని దేశ అభివృద్ధికి వినియోగించకుండా, రాజకీయ అస్థిరత సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పు తీసుకురావాలని కాంగ్రెస్ నేతలు బహిరంగంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. వారి వ్యాఖ్యలను బట్టి ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరచడమే ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు. ...మిగతా 2 లో...

తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ...
సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ

- సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు
- జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి
- అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్
- తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం



తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డి) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. ...మిగతా 2 లో...



ఖైరతాబాద్ ఉపఎన్నికలో బలమైన అభ్యర్థిని నిలబెడతాం: కవిత

- ఖైరతాబాద్ ఉపఎన్నికలో తమ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందన్న కవిత
- రేవంత్ పాలన పక్కన పెట్టేశారని విమర్శ
- రాబోయే ఏడెనిమిది నెలల పాటు ప్రజల్లోనే ఉంటామని వెల్లడి

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికపై స్పందించారు.

...మిగతా 2 లో...

రాహుల్ తాటాకు చప్పుళ్లకు
భయపడం...

- కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపణ
- పది నెలల్లో మోదీ సర్కార్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ
- 2029 వరకు మోదీ ప్రధానిగా ఉండాలని ప్రజలు తీర్పు ఇచ్చారని వ్యాఖ్య


కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలను ఆయన "తాటాకు చప్పుళ్లు"గా అభివర్ణించారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, దేశంలో అరాచకాన్ని సృష్టించి ప్రభుత్వాన్ని కూలదోయాలని విపక్షాలు పగటి కలలు కంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో శుక్రవారం రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్షాలు దుర్వినియోగం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుంది" అంటూ కొన్ని పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన, ఇది ప్రజాతీర్పుప్రభుత్వాలను మార్చినట్లుగా ఇక్కడ కూడా చేయాలని ప్రతిపక్షాలు దింపుడుకల్లం ఆశలతో ఉన్నాయి. వారి ఆశలు ఎప్పటికీ నెరవేరవు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాహుల్ గాంధీ చేసే తాటాకు చప్పుళ్లకు మోదీ ప్రభుత్వం భయపడదని, తమ ప్రభుత్వం అత్యంత స్థిరంగా ఉందని, పూర్తికాలం కొనసాగుతుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం.

- జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ.2.77 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన
- అర్బన్ హౌసింగ్ కాలని ప్రజలు ,విద్యార్థుల రవాణా సౌకర్యార్థం ఆర్టిసి బస్సును ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే

వార్త బిపీక న్యూస్ :

ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ. 2.77 కోట్ల నిధులతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ లతో కలిసి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ...మిగతా 2 లో...



TGTEL/26/A5513
వార్తదీపిక

ఢిల్లీలో ధర్నాలతో భారీ వ్యాపార నష్టం...

మొదటిపేజీ తరువాయి

కన్నాట్ ప్లేస్‌లోని ఒక రెస్టారెంట్ భాగస్వామి ఆయుష్ చోప్రా, తన న్యాయవాది ఉమంగ్ త్యాగి ద్వారా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. శుక్రవారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నితిన్ వాసుదేవ్ సాంబ్రే నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. ఇదే తరహా వ్యాజ్యంపై గురువారం ఒక ఉత్తర్వు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేసిన ధర్మాసనం, ఈ పిటిషన్‌పై అక్టోబర్ 27న విచారణ జరుపుతామని పేర్కొంది.కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అక్టోబర్ 16న సాయంత్రం 5 గంటలకు కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్‌లో సమావేశం కావాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ పిటిషన్ ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, సెంట్రల్ పార్క్ నిరసనలకు నిర్దేశించిన ప్రాంతం కాదని, పండుగ సీజన్‌లో ఇక్కడ ఆందోళనలు నిర్వహిస్తే వాణిజ్య కార్యకలాపాలు పూర్తిగా దెబ్బతింటాయని పిటిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు.అక్టోబర్ 10న సీజేపీ నిర్వహించిన ఆందోళనకు పోలీసులు అనుమతి నిరాకరించినప్పటికీ వారు నిరసన చేపట్టారని, తత్ఫలితంగా కన్నాట్ ప్లేస్‌లోని దుకాణాలను మూసివేయాల్సి వచ్చిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ ఒక్కరోజే కన్నాట్ ప్లేస్‌లో రూ. 150 కోట్ల నుంచి రూ. 200 కోట్ల వరకు, ఢిల్లీ వ్యాప్తంగా సుమారు రూ. 2,000 కోట్ల మేర వ్యాపారం నష్టపోయిందని వ్యాపార సంఘాల అంచనాలను పిటిషనర్ ఉటంకించారు. ఈ ఆందోళనల వల్ల నవరాత్రుల సమయంలోనూ తన రెస్టారెంట్ వ్యాపారం గణనీయంగా పడిపోయిందని ఆయుష్ చోప్రా తెలిపారు.నిరసన తెలిపే హక్కుకు, వ్యాపారం చేసుకునే ప్రాథమిక హక్కుకు మధ్య సమతుల్యత ఉండాలని పిటిషనర్ వాదించారు. సుప్రీంకోర్టు గతంలో వెలువరించిన తీర్పులను ప్రస్తావిస్తూ, నిరసనలు ఎక్కడపడితే అక్కడ కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన ప్రాంతాల్లోనే జరగాలని కోరారు. అలాగే అక్టోబర్ 10 నాటి ఆందోళనకు బాధ్యులైన వారి నుంచి వ్యాపారులకు నష్టపరిహారం ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీస్ కమిషనర్, న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ (ఎన్‌డీఎంసీ), ఢిల్లీ ప్రభుత్వాలను ప్రతివాదులుగా చేర్చారు. కాగా, ఇదే అంశంపై గురువారం జరిగిన విచారణ సందర్భంగా, సీజేపీ కార్యకలాపాలను చట్టపరంగా నియంత్రిస్తామని ఢిల్లీ పోలీసులు హైకోర్టుకు హామీ ఇచ్చారు.

ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం...

మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలనే ఉద్దేశంతో రూ.2.77 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం ద్వారా కాలనీలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజల్లో ఇప్పటివరకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందని వారు సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకొని పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.కాలనీలోని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని వర్గాల వారికి ప్రార్థనా స్థలాలు ఏర్పాటు చేసే అంశంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిందూ సోదరులకు దేవాలయం, ముస్లింలకు మసీదు, క్రైస్తవులకు చర్చి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కాలనీలో సెల్‌ఫోన్ సిగ్నల్ సమస్య ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ సమస్య పరిష్కారానికి మొబైల్ టవర్ ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీలో నివసించే ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో బస్సు సర్వీసును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ తదితర మౌలిక సదుపాయాలతో పాటు ప్రజలకు అవసరమైన ఇతర సౌకర్యాలను కూడా దశలవారీగా కల్పిస్తామని చెప్పారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.





ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ

జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కాలనీలో విద్యుత్ సరఫరా మెరుగుపరిచేందుకు రూ.2.77 కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజల రవాణా సౌకర్యార్థం బస్సు సర్వీసును ప్రారంభించడం ద్వారా కాలనీ వాసులకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. కాలనీలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతూ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ.2.77 కోట్లతో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేష...

లింగాపూర్ గ్రామంలో విద్యుత్ నియంత్రిక ఏర్పాటు

పెవార్త దిపీక న్యూస్ : :

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని లింగాపూర్ గ్రామంలో లో వోల్టేజ్ సమస్యతో వ్యవసాయ విద్యుత్ మోటార్లు నిత్యం కాలుతూ రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అదనపు నియంత్రికను ఏర్పాటు చేసి పంటలను కాపాడాలని విద్యుత్ అధికారుల దృష్టికి గ్రామ సర్పంచ్ కాసెట్టి వీరేశం తీసుకెళ్లగా, వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి శుక్రవారం 100 కెవి నూతన విద్యుత్ నియంత్రిక ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ రైతుల పక్షాన లింగాపూర్ గ్రామ సర్పంచ్ కాసెట్టి వీరేశం విద్యుత్ అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



ఇది కాంగ్రెస్ చేతగానితనం వల్ల వచ్చిన కరవు.. 1,000 టీఎంసీల నీళ్లను వృథాగా దిగువకు వదిలారు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో కనిపిస్తున్నది కాలం తెచ్చిన కరవు కాదని, కాంగ్రెస్ సర్కారు తెచ్చిన 'చేతకాని కరవు' అని విమర్శించారు. పంపులు ఆన్ చేయ కుండా, రిజర్వాయర్లను నింపకుండా నీటిని వృథాగా దిగువకు వదిలేశారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై విమ ర్శలు గుప్పించారు.

1,000 టీఎంసీల నీరు వృథా చేశారంటూ..

ఈ ఏడాది జూన్ 1 నుంచి ఇప్పటివరకు 750 టీఎంసీలకు పైగా గోదావరి నీటిని, 250 టీఎంసీల కృష్ణా జలాలను సముద్రంలోకి, దిగువ ప్రాంతాలకు వదిలేశారని కేటీఆర్ పేర్కొన్నారు. కన్నెపల్లి, దేవాదుల పంపులను సక్రమంగా నిర్వహించి వినియోగించుకుని ఉంటే గోదావరి పరివాహక ప్రాంతంలోని రిజర్వాయర్లు, చెరువులు నిండేవని అన్నారు. కానీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.కృష్ణా జలాలను వినియోగించుకునేందుకు వీలున్న పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల పంపులను ఆన్ చేయకుండా నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ప్రాజెక్టుల ద్వారా నీటిని ఎత్తిపోసి నిల్వ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.

ఎల్‌నినో హెచ్చరికలున్నా ముందస్తు చర్యలు లేవు

ఎల్‌నినో ప్రభావం ఉండవచ్చని మార్చి నుంచే వాతావరణ నిపుణులు హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించలేదని కేటీఆర్ ఆరోపించారు. నీటి లభ్యతపై ముందుగానే అంచనాలు వేసి, సాగు, తాగునీటి అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిందని అనారు.మరోవైపు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తరలించుకెళ్లిందని కేటీఆర్ పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు, వెలిగొండ సొరంగం ద్వారా కృష్ణా జలాలను వినియోగించుకుందని, కుప్పం ప్రాంతానికి కూడా నీటిని అందించిందని అన్నారు. తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాను కాపాడుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.రాష్ట్రంలో నీటి ఎద్దడి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రాజెక్టుల నిర్వహణ, నీటి నిల్వలు, సాగు, తాగునీటి అవసరాలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి పెట్టాలని కేటీఆర్ వ్యాఖ్యల సారాంశం. అయితే, నీటి విడుదలకు సంబంధించిన గణాంకాలు, ప్రభుత్వ నిర్లక్ష్యంపై చేసిన ఆరోపణలు కేటీఆర్ వెల్లడించినవే.

అమెరికా మంత్రి పర్యటన: జైశంకర్‌పై రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో

రాజకీయ దుమారం

మొదటిపేజీ తరువాయి

విదేశాంగ మంత్రిత్వ శాఖలో మీ అధికారులు ఏం జరుగుతుందో తెలియక గందరగోళంలో ఉన్నారు. వారికి మీరైనా వివరించండి...! లేదా నన్ను చెప్పమంటారా...!" అని తన పోస్టులో పేర్కొన్నారు.వివాదాస్పదమైన వ్యాఖ్యలు రాహుల్ గాంధీ తన పోస్టులో ఎక్కడా జైశంకర్ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ, "రూబియో తన సిబ్బందిని రమ్మన్నారు" అని అనడం ద్వారా పరోక్షంగా విదేశాంగ మంత్రిని ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఒక దేశ విదేశాంగ మంత్రిని, మరో దేశ విదేశాంగ మంత్రికి చెందిన 'సిబ్బంది' (ఝిటట) గా అభివర్ణించడం అనుచితమని, ఇది దౌత్యపరమైన హోదాను కించపరచడమేనని విమర్శలు వస్తున్నాయి. విదేశాంగ శాఖ అధికారులు గందరగోళంలో ఉన్నారని పేర్కొనడం ద్వారా ప్రభుత్వ సమన్వయ లోపాన్ని ఎత్తిచూపే ప్రయత్నం చేశారని వారు అభిప్రాయపడుతున్నారు.ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యం, ప్రాంతీయ అభివృద్ధిలో పరస్పర సహకారం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు రూబియో, జైశంకర్ మధ్య సమావేశం జరిగే అవకాశం ఉంది. ఇంతటి కీలకమైన పర్యటనకు ముందు రాహుల్ చేసిన వ్యాఖ్యలు అనవసర వివాదానికి దారితీశాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతల నుంచి కూడా తీవ్ర ప్రతిస్పందన వచ్చే అవకాశం కనిపిస్తోంది.

తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ...

మొదటిపేజీ తరువాయి

జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు.ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పునకు కాంగ్రెస్ కుట్ర.. రాహుల్‌పై రాజ్‌నాథ్

సంచలన ఆరోపణలు...

మొదటిపేజీ తరువాయి

అధికారం కోసమే అరాచకమా?

ఎన్నికల సంఘం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నామని కాంగ్రెస్ చెబుతున్నా.. అసలు లక్ష్యం అధికారం చేజిక్కించుకోవడమేనని రాజ్‌నాథ్ ఆరోపించారు. 'పాలన మార్పు' వంటి పదాలను ఉపయోగించడం వెనుక ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాజకీయ స్వార్థం కోసం దేశ ప్రయోజనాలను పక్కనపెడితే ప్రజాస్వామ్య చర్చలు వాస్తవాల ఆధారంగా కాకుండా మొండివైఖరి, దుష్ప్రచారానికి వేదికగా మారతాయని వ్యాఖ్యానించారు.ప్రజాస్వామ్యం పేరుతో అరాచకాన్ని సృష్టించడానికి, రాజ్యాంగ సంస్థలపై దాడులకు, దేశాభివృద్ధికి ఆటంకం కలిగించడానికి ఎవరికీ హక్కు లేదని రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు. చట్టాలను గౌరవిస్తూ శాంతిభద్రతలను కాపాడుకోవాలని, రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగ వ్యవస్థలను దెబ్బతీయకూడదని సూచించారు. ప్రజల తీర్పును గౌరవించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామనే పేరుతో రాజకీయ గందరగోళం సృష్టించడం మానుకోవాలని రాహుల్‌కు హితవు పలికారు.

ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని గుర్తుచేస్తూ..

కాంగ్రెస్ గతంలోనూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను దెబ్బతీసిందని రాజ్‌నాథ్ విమర్శించారు. 1975లో ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ, 1984లో సిక్కులపై జరిగిన హింస, 1990లో కరసేవకుల హత్యలకు సంబంధించిన పరిణామాలను ప్రస్తావించారు. నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ వైఖరిలో మార్పు లేదని ఆరోపించారు."1975లో ఇందిరాగాంధీ ప్రజాస్వామ్యాన్ని జైల్లో పెట్టారు. ఇప్పుడు రాహుల్ గాంధీ జేబులో రాజ్యాంగాన్ని పెట్టుకుని అరాచకం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు" అని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు.ఎన్నికల సంఘాన్ని కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుందని కూడా ఆయన ఆరోపించారు. 1993లో ఎన్నికల కమిషనర్ల నియామకం, అప్పటి ప్రధాన ఎన్నికల కమిషనర్ టీఎన్ శేషన్.. ఎన్నికల కమిషనర్ నవీన్ చావ్లాపై చేసిన ఆరోపణలను ప్రస్తావించారు. చావ్లా కాంగ్రెస్ నేతలకు ఎన్నికల సంఘానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని చేరవేశారని శేషన్ ఆరోపించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆయనను తొలగించకుండా కాపాడటమే కాకుండా, తర్వాత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమించిందని రాజ్‌నాథ్ విమర్శించారు.

ఖైరతాబాద్ ఉపఎన్నికలో బలమైన అభ్యర్థిని నిలబెడతాం: కవిత

మొదటిపేజీ తరువాయి

ఖైరతా బాద్ ఉప ఎన్నికలో తమ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని, బలమైన అభ్యర్థిని నిలబెడతామని ఆమె ప్రకటి ంచారు. దసరా రోజున ఒక ఎమ్మెల్సీ అభ్యర్థిని కూడా ప్రకటిస్తామని తెలి పారు.సీఎం రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టి రాజకీయాలపైనే దృష్టి సారిస్తున్నారని కవిత ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు కరవుతో అల్లాడు తుంటే, ముఖ్యమంత్రి మాత్రం గోవా, ఢిల్లీ పర్యటనల్లో బిజీగా ఉన్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు రాబోయే ఏడెనిమిది నెలల పాటు ప్రజల్లోనే ఉండి క్షేత్రస్థాయిలో పోరాడతామని కవిత స్పష్టం చేశారు. నవంబర్ చివరి వరకు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పనులను వెంటనే పునరుద్ధరించి పూర్తి చేయాలని కోరారు. పారదర్శకత కోసం ఇకపై అన్ని ఎన్నికలను ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లతోనే నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. గ్లోబల్ సమ్మిట్‌పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయకపోతే అడ్డుకుంటామని హెచ్చరించారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

టైర్ల పరిశ్రమల పొగతో ప్రజలకు ముప్పు..!





మల్లేపల్లి శివారులో యథేచ్ఛగా టైర్ల రీసైక్లింగ్.. కాలుష్యంతో పంటలకు నష్టం

నిబంధనలు గాలికి.. పట్టించుకోని అధికారులు

కాలుష్య నియంత్రణ మండలి తనిఖీలు చేపట్టాలని ప్రజల డిమాండ్

కొండాపూర్, అక్టోబర్ 16, వార్త దీపిక న్యూస్ :

మండల పరిధిలోని మల్లేపల్లి శివారులో కొనసాగుతున్న టైర్ల రీసైక్లింగ్ పరిశ్రమల నుంచి వెలువడుతున్న పొగ, టైర్ పౌడర్‌తో గాలి, వాతావరణ కాలుష్యం ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాత టైర్లను కాల్చి నూనె, వైర్లు, టైర్ పౌడర్‌ను వేరు చేసే ప్రక్రియలో వెలువడే పొగ చుట్టుపక్కల గ్రామాల ప్రజల ఆరోగ్యానికి, వ్యవసాయ పంటలకు ముప్పుగా మారుతోంది

పొగతో ఉక్కిరిబిక్కిరి.. పంటలపై కాలుష్య ప్రభావం!

మల్లేపల్లి శివారులో సుమారు 8నుంచి 10 వరకు టైర్ల రీసైక్లింగ్ పరిశ్రమలు కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పాత టైర్లను కాల్చి వాటి నుంచి నూనె, వైర్లను వేరు చేసి, మిగిలిన టైర్ పౌడర్‌ను లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తు న్నారని పేర్కొంటున్నారు. ఈ ప్రక్రియలో వెలువడే పొగతో పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యత దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్లపై టైర్ పౌడర్ పేరుకుపోయి నల్లగా మారుతున్నాయని, పంట పొలాలపై కాలుష్య ప్రభావం పడుతోందని రైతులు వాపోతున్నారు.

రోడ్లు ధ్వంసం.. ప్రజారోగ్యంపై ఆందోళన!

టైర్ పౌడర్‌ను తరలించే భారీ వాహనాల రాకపోకలతో రహదారులు దెబ్బతింటు న్నాయి పరిశ్రమల నుంచి వెలువడే పొగ, ధూళి కారణంగా పరిసర గ్రామాల ప్రజలు శ్వాసకోశ సమస్యలు సహా పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టైర్లను కాల్చడం వల్ల వెలువడే హానికర ఉద్గారాలపై సమగ్ర పరిశీలన జరిపి, ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ముప్పు ఉందో అధికారులు నిర్ధారించాలని కోరుతున్నారు.

ఫిర్యాదులు చేసినా స్పందనేదీ?

పరిశ్రమల నిర్వహణలో కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యపై గతంలో వార్తా కథనాలు ప్రచురించినా, అధికారులకు ఫిర్యాదులు చేసినా తగిన స్పందన కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమల యాజమాన్యాలు నిబంధనలకు అనుగుణంగా కాలుష్య నియంత్రణ చర్యలు చేపడుతున్నాయా లేదా అన్నది అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

కాలుష్య నియంత్రణ మండలి స్పందించాలి!

కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మల్లేపల్లి శివారులోని టైర్ల రీసైక్లింగ్ పరిశ్రమలను తక్షణమే తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. పరిశ్రమల నుంచి వెలువడే పొగ, గాలి నాణ్యత, వ్యర్థాల నిర్వహణ, పంట పొలాలపై పడుతున్న ప్రభావాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమలు నిర్వహిస్తున్నట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని, రైతుల పంటలను, పర్యావరణాన్ని కాపాడేందుకు సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.


నవరాత్రుల ఉత్సవాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు

వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు

అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట, అక్టోబర్ 16, వార్త దిపీక న్యూస్ :

దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిజాంపురం కుటుంబ సభ్యులు అశోక్, రవి, నాగరాజు ఆధ్వర్యంలో జైభవాని యూత్ మాజీ కౌన్సిలర్ ఆకుల శివ, దిద్దిగే నగేష్, కటకం కిరణ్, మల్లికార్జున, వంశీ, సాయిరాజు సేటు, ధనుంజయ్ గౌడ్, రచ్చన్న స్వామి, సారపు అభి, చంద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకలని పేర్కొన్నారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, శ్రీధర్ రెడ్డి, చింత సాయినాథ్, చీల మల్లన్న, నగేష్, కౌన్సిలర్ వైశాలి నాగరాజు గౌడ్, దిద్దిగే వినోద్, కొత్రికే సాయిరాజ్, తంగెడ్పల్లి లక్ష్మణ్, కంది మల్లేశం, పెద్ద గౌడ్, మల్లికార్జున శంకర్, కొత్త రామన్న, కోడూరు అంజయ్య తదితర స్థానిక నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.





బతుకమ్మ వేడుకలకు ముస్తాబవుతున్న కింది బజార్ చెరువు కట్ట

రేజింతల్‌లో బతుకమ్మ ఘాట్‌ను ప్రారంభం

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి





సంగారెడ్డి, అక్టోబర్ 16, వార్త దిపీక న్యూస్ :

జిల్లా కేంద్రం సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్ సాగర్ చెరువు కట్టపై బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్ పరిశీలించారు. కట్ట పొడవునా చేపడుతున్న విద్యుద్దీపాలంకరణ, కట్ట అంచుల్లో బారికేడ్ల ఏర్పాటు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. బతుకమ్మ ఘాట్లను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. బతుకమ్మల నిమజ్జనం కోసం రెండు ఘాట్లను సిద్ధం చేస్తున్నామని, మెట్లకు రంగులు వేస్తున్నామని నిర్వాహకులు వివరించారు. వినాయక నిమజ్జనానికి సంబంధించిన అవశేషాలను పూర్తిగా తొలగించినట్లు మున్సిపల్ సిబ్బంది తెలిపారు. వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా 32 అడుగుల భారీ బతుకమ్మను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. తయారీకి 16 టన్నుల స్టీల్, అలంకరణకు ఎనిమిది టన్నుల పూలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఐదు డీజే పాయింట్లు, ఘాట్ల వద్ద ఐదు లైటింగ్ టవర్లతో సహా మొత్తం 18 లైటింగ్ టవర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అలాగే 32 అడుగుల స్క్రీన్, లేజర్ లైటింగ్‌తో పాటు చెరువు కట్ట చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులు బొంగుల రవి కూన సంతోష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.రేజింతల్‌లో బతుకమ్మ ఘాట్ ప్రారంభంసదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బతుకమ్మ ఘాట్‌ను గురువారం నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిద్ధన్న, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ గడీల ఆశిరెడ్డి, నందికంది సర్పంచ్ విజయ్ భాస్కర్ రెడ్డి, ఇక్రిశతబాద్ సర్పంచ్ అనితా శ్రీనివాస్, మండల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

జిల్లా కలెక్టర్ ప్రతీక్ దంపతులు, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, అక్టోబర్ 16, వార్త దిపీక న్యూస్ :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై సందడి చేశారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో జిల్లా పోలీసు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ ప్రకృతి అందాలు, ఆచార సంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆటపాటలతో వేడుకలను జరుపుకున్నారు. సాంప్రదాయ పాటలు, కోలాటాలు, ఆటపాటలతో పోలీసు కుటుంబ సభ్యుల సందడి మధ్య వేడుకలు అంబరాన్నంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు, పోలీసు కుటుంబాల మధ్య ఆత్మీయత, ఐక్యతను పెంపొందించేలా ఈ వేడుకలు నిర్వహించారు. కుటుంబసభ్యులందరూ ఒకచోట చేరి ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగను జరుపుకోవడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ చేసిన కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్

వార్త దిపీక న్యూస్ :

బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని కరీంనగర్ నగరపాలక సంస్థ 26వ డివిజన్‌లో పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, చీరలు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం పారిశుధ్య కార్మికులకు కొత్త బట్టలు అందజేస్తూ, వారు చేస్తున్న సేవలకు కృతజ్ఞత తెలియజేయడం ఆనందంగా ఉందని 26వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ దంపతులు, మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి తెలిపారు. కార్మికులు తమ కుటుంబాలతో సంతోషంగా పండుగలు జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.





TGTEL/26/A5513 వార్త దీపిక

సాహిత్య రంగంలో ప్రమీలా దేవికి దసరా పురస్కారం

హైదరాబాద్ బ్యూరో, అక్టోబర్ 16, వార్త దీపిక న్యూస్ :

గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో ఆరవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాహిత్య రంగంలో విశేష సేవలందిస్తున్న చందుపట్ల ప్రమీలా దేవి విజయదశమి (దసరా) పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు.సాహిత్య రంగానికి ఆమె అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం సాహితీ, కళాభిమానుల మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.



ఎమ్మెల్యే తో విభేదాలు లేవ్..!

మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి

తాండూర్, అక్టోబర్ 16, వార్త దీపిక న్యూస్ :

స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో తమకు ఎలాంటి విభేదాలు లేవని మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నిరజ బాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఇంట్లో నవరాత్రి సందర్భంగా దీవిం కార్యక్రమం ఉండడంతోనే పోట్లీ మహారాజ్ దేవాలయ ప్రాంగణంలో జరిగిన నూతన నిర్మాణాల ప్రారంభోత్సవానికి హాజరు కాలేకపోయామని తెలిపారు. ఈ విషయంపై రాజకీయ విభేదాలకు ముడిపెట్టే ప్రచారం చేయడం సరికాదని అన్నారు. పట్టణంలోని సద్గురు పోట్లీ మారాజు దేవాలయ ప్రాంగణంలో గురువారం జరిగిన నూతన వ్యాపార సముదాయాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వ్యక్తిగత కుటుంబ కార్యక్రమాల కారణంగా హాజరు కాలేకపోవడానికి రాజకీయాలు చేయోద్దని కోరారు. అనవసరంగా రాజకీయ చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని సూచించారు.



కాళికాదేవి ఆలయంలో భారీ నక్షత్ర హారతి..!

తాండూర్, అక్టోబర్ 16, వార్త దీపిక న్యూస్ :

శ్రీ కాళికాదేవి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. 6వ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భారీ నక్షత్ర హారతి ప్రత్యేకంగా ఆకర్షించింది. అర్చకులు భక్తి పారవర్షంతో హారతిని సమర్పించగా జ్వాలల వెలుగులో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారి ఆలయ ప్రదక్షణలు ముగించుకొని హారతిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులై ఆనందోత్సవాలతో నవరాత్రుల్లో ఉత్సవాల్లో పాల్గొన్నారు.



సీఎం సహాయనిది పేదలకు వరం

జహీరాబాద్, అక్టోబర్ 16, వార్త దీపిక న్యూస్ :

ముఖ్యమంత్రి పేదలకు ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. క్యాంప్ ఆఫీసులో దేవరంపల్లి గ్రామానికి చెందిన కిందొడ్డి సాలోమణి హాస్పటల్ ఖర్చుల నిమిత్తం రూ. 39 వేల చెక్కును జహీరాబాద్ గౌ" శాసనసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, నర్సింలు, బిఆర్ఎస్ నాయకులు గుడ్డప్ప, ఉపసర్పంచులు శివశంకర్ యాదవ్, మాణిక్యం యాదవ్, సంతోష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఏటీసీ కాలేజీలో దసరా సంబరాలు

తాండూర్, అక్టోబర్ 16, వార్త దీపిక న్యూస్ :

పట్టణంలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏ టి సి కాలేజీలో దసరా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నిరజబాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కళాశాల అధ్యాపకులతతో కలిసి యంత్రాలకు పూజలు నిర్వహించారు. విద్యార్థులలు సాంకేతిక విద్యను అందుకొని,ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని కోరుతూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.



అక్రమ భూ రిజిస్ట్రేషన్లపై విచారణ చేయాలి

తాండూర్, అక్టోబర్ 16, వార్త దీపిక న్యూస్ :

మండలంలోని గుంత బాసుపల్లి గ్రామస్తులు తమ భూములు అక్రమంగా రిజిస్ట్రేషన్ జరిగాయని తాండూర్ తహశీల్దార్ తారా సింగ్ గారికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన స్పందించిన శుక్రవారం గ్రామానికి వచ్చి అక్రమ భూ రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ జరపాలని అధికారులను తహశీల్దార్ ఆదేశించారు.



దసరా పండుగ వేడుకలకు ఎమ్మెల్సీకి ఆహ్వానం

తాండూర్, అక్టోబర్ 16, వార్త దీపిక న్యూస్ :

విజయదశమి వేడుకలకు ఎమ్మెల్సీకి మహేందర్ రెడ్డికి పట్టణ హిందూ ఉత్సవ కేంద్ర సమితి సభ్యులు ఆహ్వానించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఈనెల 20న తాండూర్ పట్టణ కేంద్రంలో బోనమ్మ దేవాలయంలో నిర్వహించే విజయదశమి వేడుకలకు హాజరుకావాలని కోరుతూ శాలువతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేశారు.



కొత్తూరు [కె]లో డివిజన్ స్థాయి భూ పునఃసర్వే శిక్షణ

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం..!

జహీరాబాద్, అక్టోబర్ 16, వార్త దీపిక న్యూస్ :

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా డివిజన్ స్థాయి పున:సర్వే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మండలంలోని కొత్తూరు (కె) గ్రామంలో డివిజన్ స్థాయి క్షేత్రస్థాయి భూ పునఃసర్వే (ఫీల్డ్ రీ సర్వే) శిక్షణ, భూముల సరిహద్దులను గుర్తించడం, భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించడం, సర్వే ప్రక్రియలో సిబ్బందికి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. భూ పునఃసర్వే ద్వారా భూముల హద్దుల నిర్ధారణలో స్పష్టత తీసుకురావడంతో పాటు, భూ రికార్డుల్లోని వ్యత్యాసాలను గుర్తించి భూ వివాదాల పరిష్కారానికి మార్గం చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ సర్వే నిర్వహించడం ద్వారా భూ రికార్డుల్లో పారదర్శకత, ఖచ్చితత్వం పెరిగే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింలు, శిక్షణలో పాల్గొన్న అధికారులు, డిప్యూటీ తహశీల్దార్ మల్లేశం, రెవెన్యూ సిబ్బంది, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయాలి

ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్, అక్టోబర్ 16, వార్త దీపిక న్యూస్ :

కరెంట్ కోతల వల్ల వ్యవసాయ పంటలు ఎండిపోతున్నాయని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ వ్యవసాయ రంగానికి నిరంతరంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేశారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోసం రైతులు రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రస్తుతం పొట్ట దశలో ఉన్న వరికి నీరందడం ఎంతో ముఖ్య మని, కొన్ని రోజులుగా విద్యుత్ కోతలు విధిస్తుండడంతో పంటలు ఎండిపోయి అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. బోర్లు, బావుల కింద సాగవుతున్న కొద్దిపాటి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. రోజంతా కలిపితే 6 నుంచి 7గంటల కరెంట్ సరఫరా కావడం లేదని, అందులో అప్రకటిత కోతలు విధిస్తున్నారని మండి పడ్డారు. లోవోల్టేజీ సమస్యతో మోటర్లు కాలిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్,ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, కౌన్సిలర్ లు దీపక్, జాకీర్, మహిపాల్ యాదవ్, విశ్వేశ్వర్, నాయకులు చంద్రు,కరణ్ తదితరులు పాల్గొన్నారు.



మండల కాంగ్రెస్ పార్టీ సేవదళ్ అధ్యక్షులుగా బీరప్ప

జహీరాబాద్, అక్టోబర్ 16, వార్త దీపిక న్యూస్ :



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సేవదళ్ జహీరాబాద్ మండలం అధ్యక్షునిగా గొల్ల బీరప్ప, ఉపాధ్యక్షులు బి. ప్రవీణ్ కుమార్ లను జిల్లా అధ్యక్షుడు సందీప్, ఉపాధ్యక్షులు అయిదాల నర్సింలు ఆధ్వర్యంలో నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సేవదళ్ జహీరాబాద్ మండల అధ్యక్షుడు బీరప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు, 200ల యూనిట్లు ఉచిత విద్యుత్, పేదలైన వారికి రేషన్ కార్డులు, రైతులకు వ్యవసాయ సబ్సిడీ డ్రిప్ వంటి తదితరు సదుపాయాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణ మాఫీ, గడీల పాలన పోయి ప్రజా పాలన తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు అభినందనలు తెలిపారు.

దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు

వార్త దీపిక న్యూస్ :

హుజురాబాద్ పట్టణంలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి శ్రీ రొంటాల సుహాసిని మనోజ్ రావు గారు దుర్గామాత ఉత్సవాలు భక్తి, ఐక్యత, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వెంకట్, సునీత బాబు, ప్రశాంతి మురళి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



జర్నలిస్టులపై పోలీసుల దాడి ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన న్యాయవాది నక్క ప్రమోద్

వార్త దీపిక న్యూస్ :



కరీంనగర్‌లో జర్నలిస్టులు పోతూరి శేఖర్ , సంపత్‌లపై పోలీసుల వేధింపులు, దాడి, కులం పేరుతో అవమానించారనే ఆరోపణలపై జాతీయ షెడ్యూల్డ్ కాస్ట్స్ కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు న్యాయవాది నక్క ప్రమోద్ తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణ కల్పించాలని ఫిర్యాదులో కోరినట్లు పేర్కొన్నారు. ఘటనకు సంబంధించిన వైద్య నివేదికలు, ఇతర ఆధారాలను పరిశీలించి నిజానిజాలు వెలికితీయాలని కమిషన్‌ను విజ్ఞప్తి చేసినట్లు న్యాయవాది నక్క ప్రమోద్ తెలిపారు.

Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984